చిన్నకోడూరు : వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట కమాన్ : ముగ్గులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఆరోగ్యానికి మించిన సంపద లేదు

● చదువుతోపాటు క్రీడలు ముఖ్యం : ఎమ్మెల్యే హరీశ్‌రావు

చిన్నకోడూరు, జనవరి 13 : 'ఆరోగ్యానికి మించిన సంపద లేదు.. ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు పెద్దలు. విద్య ఎంత ముఖ్యమో శారీరక దారుఢ్యం అంత ముఖ్యం' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మండలంలోని గోనేపల్లి గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులు ఎదగాలన్నారు. సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని, అదే తరహాలో క్రీడా అభివృద్ధిని చేసుకున్నామన్నారు. గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, సర్పంచ్ స్వరూపా ఎల్లాగౌడ్, ఎంపీటీసీ పద్మామల్లేశంగౌడ్, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం..

సిద్దిపేట కమాన్, జనవరి 13 : సంక్రాంతి పండుగ విశిష్టత తెలిపేలా చాలా అద్భుతంగా ముగ్గులు తీర్చిదిద్దారని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని 41వ వార్డులో వార్డు కౌన్సిలర్ సాయన్నగారి సుందర్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి హరీశ్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సుతో కలిసి బహుమతులు అందజేశారు. అనంతరం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు వివిధ సంఘాలకు చెందిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని క్రీడలకు సిద్దిపేట వేదిక..

సిద్దిపేట అర్బన్, జనవరి 13 : సిద్దిపేట జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు నెలవని, అన్ని క్రీడలకు సిద్దిపేట వేదిక అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట ఇందూర్ కళాశాల మైదానంలో నేషనల్ టార్గెట్ బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఎమ్మెల్యే పాల్గొని ఉత్సాహపర్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాపోటీల్లో బాగా రాణించాలన్నారు. జాతీయ హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్, వాలీబాల్ పోటీలకు సిద్దిపేట వేదిక అయిందన్నారు. నేడు 15 రాష్ట్రాల నుంచి సిద్దిపేటలో టార్గెట్ బాల్ పోటీలు జరగడం గర్వంగా ఉందన్నారు. టార్గెట్ బాల్ అసోసియేషన్ వారు సిద్దిపేటలో మొదటి యూత్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం, పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

సర్వమతాల సమ్మేళనం సిద్దిపేట..

సిద్దిపేట టౌన్, జనవరి 13 : సిద్దిపేట సర్వమతాల సమ్మేళనమని మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట ముర్షద్ గడ్డ దర్గాలో నిర్వహిస్తున్న ఉర్సే షరీఫ్ ఉత్సవాల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆశ్రమాల పీఠాధిపతులతో కలిసి దర్గాలో జరుగుతున్న ఆరాధనోత్సవాల్లో హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పీఠాధిపతులు ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆశీర్వచనాలను అందించారు. కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి ఖాజామహ్మద్ హకీమ్ షరీఫ్ చిష్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొం డం సంపత్‌రెడ్డి, నాయకులు పాలసాయిరామ్, శ్రీనివాస్‌గౌడ్, జావెద్, బాబుజాని ఉన్నారు. దర్గాలో ఉర్సు ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు చిష్తి ఆశ్రమంలో ఖతమే-ఖురాన్, జ్ఞానాఅమృత కవ్వాలి, ప్రత్యేకంగా దీపాలంకరణ మహోత్సవం నిర్వహించారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

సిద్దిపేట కమాన్, జనవరి 13 : నియోజకవర్గంలో మృతుల కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పరామర్శించారు. చిన్నకోడూరు మండలంలోని ఒబులాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు సతీశ్ తండ్రి, శంకరాయకుంట వార్డు మెంబర్ రాజు తండ్రి ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చిన్నకోడూరు మండల ఓ పత్రిక జర్నలిస్ట్ తమ్ముడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, మాచపూర్ గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణరావుపేట మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్, సీనియర్ నాయకురాలు మోతె హన్మవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గోపులపూర్ గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని కోదండరావుపల్లి గ్రామనికి చెందిన ఇద్దరు యువకులు లోకేష్, వంశీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదవశాత్తు కింద పడి గాయపడ్డ సీనియర్ నాయకుడు సుమన్‌రెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వేలేటి రాధాకృష్ణశర్మ, నారాయణరావుపేట ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు ఉన్నారు.

ఒబులాపూర్‌లో సతీశ్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

వర్గల్, జనవరి 13 : బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని తమ ఆర్థిక ప్రగతిని వృద్ధిని పెంపొందించుకోవాలని గౌరారం ఏపీజీవీబీ మేనేజర్ నర్సింహులు తెలిపారు. శనివారం గౌరారంలో 'వికసిత భారత్ సంకల్ప' యాత్రలో భాగంగా ఉజ్వల పథకం, ముద్రలోన్లు, పీఎం కిషన్, ఆవాస్‌యోజన లాంటి తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు మఠం మహిపాల్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేత్రవైద్య విజ్ఞాన సంస్థలో ఉద్యోగావకాశాలు

కొండపాక, జనవరి 13 : మండలంలోని నాగులబండ వద్ద గల ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ఉద్యోగావకాశాలు ఉన్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనతో తెలిపారు. విజన్ టెక్నీషియన్ కోసం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆప్తమెటిక్ నర్సింగ్ కోసం 10వ తరగతి, ఇంటర్ ఒకేషనల్, ఏఎన్ఎం, జీఎన్ఎం చేసిన 18 నుంచి 23 ఏండ్ల వయస్సు వారు అర్హులన్నారు. ఈ నెల 22న సిద్దిపేటలోని కృష్ణ సింధూర నేత్ర కేంద్రంలో ఉదయం 11గంటలకు రాత పరీక్షతో పాటు ఇంటర్వ్యూ ఉంటుందని, ఆసక్తి గల వారు సకాలంలో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 9177565637, 9701178862 నంబర్లను సంప్రదించాలన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

మద్దూరు (ధూళిమిట్ట), జనవరి 13 : మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న కె.వికాస్ ఈ నెల 16 నుంచి 20 వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకన్న, పీడీ దామెర ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వికాస్‌ను జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రామేశ్వర్‌రెడ్డి అభినందించారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

కుకునూర్‌పల్లి, జనవరి 13 : బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని లకుడారం రాజీవ్ రాహదారిపై శుక్రవారం రాత్రి జరిగింది. కుకునూర్‌పల్లి గ్రామానికి చెందిన సూరారం వేణుమాధవ్ (55) వ్యక్తి గత పని కోసం మాత్‌పల్లి గ్రామానికి వెళ్లి తిరిగి గ్రామానికి బైక్‌పై వస్తున్న క్రమంలో లకుడారం సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో తీవ్రగాయాలు కాగా, 108లో దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చేర్యాల, జనవరి 13 : మండలంలోని దొమ్మాట గ్రామంలో పండుగపూట విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి (38) కిరాణా సామగ్రి కొనుగోలు చేసేందుకు పట్టణానికి వచ్చింది. సామగ్రి కొనుగోలు చేసిన తర్వాత బంధువు కనకారెడ్డి బైక్‌పై ఇద్దరు గ్రామానికి వెళ్తున్నారు. చేర్యాల సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో రోడ్డు పనులు చేస్తున్న వాహనం రివర్స్‌గా వచ్చి బైక్‌ను ఢీకొట్టడడంతో లక్ష్మి అక్కడికక్కడే మృతిచెందగా, కనకారెడ్డి గాయాలయ్యాయి. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ జాతీయ రహదారిపై గ్రామస్తులు, బంధువులు ఆందోళన చేపట్టారు. రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న సంస్థ యాజమాన్యంతో మాట్లాడి మృతురాలి కుటుంబానికి న్యాయం చేస్తామని పోలీసులు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

గంజాయి స్వాధీనం

సిద్దిపేట టౌన్, జనవరి 13 : గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురిని పోలీసులు పట్టుకుని శనివారం జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. సిద్దిపేట వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి వివరాలను వెల్లడించారు. పట్టణంలోని సిరిసిల్ల బైపాస్ వద్ద అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు పోలీసులకు కనిపించారు. వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా 1.243 కిలోల గంజాయి లభించింది. మంచిర్యాలకు చెందిన వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి సిద్దిపేట పరిసర ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నామని ఒప్పుకున్నారు. గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులు షాదుల్, షేక్ షాహిద్, వినీల్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

గజ్వేల్ : కల్యాణోత్సవంలో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

వైభవంగా గోదారంగ నాయకుల కల్యాణం

వర్గల్, జనవరి 13 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి ఆలయ పరిధిలోని హీరాబాయమ్మతోటలో కొలువుదీరిన గోదాదేవిరంగనాయకుల కల్యాణం వైభవంగా జరిగింది. అంతకుముందు దేవతా మూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించి, పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఈవో అన్నపూర్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశంగౌడ్, ఆలయ సిబ్బంది సుధాకర్‌గౌడ్, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, జనవరి 13 : మండల పరిధిలోని దిలాల్‌పూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జరిగిన గోదారంగనాయకస్వామి కల్యాణోత్సవంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కల్యాణోత్సంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఈనెల 22న కొండపోచమ్మ జాతర

ఆలయం వద్ద పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ రమేశ్

జగదేవ్‌పూర్, జనవరి 13 : మండలంలోని తీగుల్‌నర్సాపూర్ ప్రసిద్ధ కొండపోచమ్మ దేవాలయం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఏసీపీ రమేశ్ సూచించారు. శనివారం సర్పంచ్ రజితారమేశ్, ఆలయ అధికారులు, సీఐ జానకీరామ్‌రెడ్డి, ఎస్సై చంద్రమోహన్‌తో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ నెల 22న అమ్మవారి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి సిబ్బంది కనకయ్య, హరి, చిన్న ఉన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



దుబ్బాక బాలాజీ ఆలయంలో వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

దుబ్బాక, జనవరి 13 : దుబ్బాక బాలాజీ దేవాలయంలో శనివారం వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం ఆఖరి రోజు సందర్భంగా కల్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. కల్యాణోత్సవంలో 'బలగం' సినిమాలో నటించిన ఐరేని మురళీధర్‌గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. నటుడు మురళీధర్‌గౌడ్ దంపతులను దేవాలయ కమిటీ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, కమిటీ సభ్యులు చింత రాజు, నల్ల శ్రీనివాస్ తదితరులు సన్మానించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. కల్యాణోత్సవానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

జాతీయ సేవా రత్న పురస్కారానికి రాజలింగం ఎంపిక

చిన్నకోడూరు, జనవరి 13 : జాతీయ సేవా రత్న పురస్కారం-2024కు మండలంలోని రామునిపట్ల గ్రామానికి చెందిన విద్యావేత్త, ప్రముఖ న్యాయవాది, ప్రముఖ సంఘ సేవకులు వరుకోలు రాజలింగం ఎంపికయ్యారని హైదరాబాద్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు కమిటీ ప్రకటించింది. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, B.S.A. జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఈ విషయాన్ని వెల్లడించి ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ కార్యాలయంలో అందజేశారు. తిరుపతిలో వచ్చే నెల 11న నిర్వహించనున్న బహుజన రైటర్స్ ఏడో సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఈ సేవారత్న పురస్కారాన్ని వరుకోలు రాజలింగానికి అందజేయనున్నట్లు తెలిపారు.

జాతీయ సేవా రత్న పురస్కారానికి ఎంపికై ఆహ్వాన పత్రాన్ని అందుకుంటున్న రాజలింగం

భక్తుల సేవే లక్ష్యంగా విధులు నిర్వహించాలి

● ఈవో టూ రికార్డు అసిస్టెంట్ బదిలీ
● మల్లన్న ఆలయంలో పునరుద్ధరణ కమిటీ సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న పునరుద్ధరణ కమిటీ సభ్యులు, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

చేర్యాల, జనవరి 13 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో సిబ్బంది తీరును ప్రక్షాళన చేసేందుకు ఆలయ పునరుద్ధరణ కమిటీ నడుం బిగించింది. శనివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన 'వివాదాలకు కేంద్రంగా మల్లన్న ఆలయం' అనే కథనానికి ఆలయ పునరుద్ధరణ కమిటీ స్పందించింది. శనివారం ఆలయంలోని కమిటీ కార్యాలయంలో జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి, వివిధ అంశాలపై సమీక్ష జరపడంతోపాటు కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు. ముఖ్యంగా ఆలయంలో ఏ ఉద్యోగి ఎన్నేండ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు.. ఆయన పనితీరు ఎలా ఉందనే విషయాలు తెలుసుకోవడంతో పాటు అధికారులు, సిబ్బందితో కమిటీ సభ్యులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ఈవో నుంచి రికార్డు అసిస్టెంట్ వరకు అన్ని స్థాయిల ఉద్యోగులను బదిలీ చేయాలని సమీక్షలో సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. అనంతరం డోనర్ స్కీమ్‌లో 100 గదుల ధర్మాశాలలు నిర్మించాలని, క్షేత్రంలో 7 సులభ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతి కోసం దేవాదాయ శాఖకు పంపించాలని నిర్ణయించారు. పార్కింగ్ స్థలాల్లో లైటింగ్ ఏర్పాటు, ఆలయ పరిధిలోని రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, గదులు, దర్శనం, ప్రసాదాలు, శెల్లాలు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. జాతర ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాల్లో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, మొబైల్ డ్రింకింగ్ వాటర్ ఆటోలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నాయీ బ్రాహ్మణులకు డ్రెస్ కోడ్‌ను ఆలయం ద్వారా అందించాలని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, మహామండపంలో హుండీల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. స్వామి వారి క్షేత్రంలో మీడియా పాయింట్ ఏర్పాటుతో పాటు ఈ-హుండీలతో పాటు విరాళాల నిమిత్తం స్కానర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, ఒగ్గు పూజారులు, నాయీబ్రాహ్మణులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం క్షేత్రంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు.

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

హాస్టల్‌లో తీరిన నీటి సమస్య

మద్దూరు (ధూళిమిట్ట), జనవరి13 : మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో నెలకొన్న నీటి సమస్యపై గతేడాది డిసెంబర్ 31న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'బాలికల వసతి గృహంలో నీటి కటకట' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా అధికారులు స్పందించి హాస్టల్‌లో కొత్తగా బోరు వేయించారు. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన 'నమస్తే తెలంగాణ'కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

గణతంత్ర వేడుకలకు అక్కన్నపేట యువకుడు

అక్కన్నపేట, జనవరి 13 : ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగే గణతంత్ర వేడుకలకు అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధి నారదాసు ఈశ్వర్ ముదిరాజ్ ఎంపికయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయరంగంలో మత్స్యకార, రైతు, ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటులో ఈశ్వర్ కృషి చేశారు. ఈశ్వర్ సేవలను గుర్తించిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు ఎంపిక చేసింది. ఈ మేరకు తనకు ఆహ్వానం అందినట్ల ఈశ్వర్ తెలిపాడు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే, అరుదైన అవకాశం లభించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

జాయింట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అజయ్‌గుప్తా

జగదేవ్‌పూర్, జనవరి 13 : పేదల సంక్షేమం, వారి ఆర్థిక పురోభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అవగాహన కల్పించాలని జాయింట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అజయ్‌గుప్తా, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. శనివారం మండలంలోని చాట్లపల్లి గ్రామంలో ఎస్‌బీఐ, ఏపీజీవీబీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభు త్వం పవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డు, అటల్ పెన్షన్ యోజన, ఉజ్వల్ భారత్, పీఎంకిసాన్ యోజన, పిల్లలకు పౌష్టికాహారం వంటి అనేక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు ఐసీడీఎస్ ఉజ్వల్ భారత్, ఆరోగ్యశాఖ ఎస్‌బీఐ ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.2 కోట్ల చెక్కును, ఉజ్వల గ్యాస్ లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు అందించారు. కార్యక్రమంలో ఏపీ డీజయ్‌దేవ్, జిల్లా వ్యవసాయ అధికారి శివకుమార్, డీఎంహెచ్‌వో కాశీనాథ్, సర్పంచ్ నరేశ్, ఎంపీపీ బాలలేశంగౌడ్, ఎంపీటీసీ కావ్యాదర్గయ్య, ఎంపీడీవో శ్రీనివాస వర్మ, ఏవో వసంతరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిరుమల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, ఉపసర్పంచ్ ఆజం, గురువారెడ్డి, రాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అజయ్‌గుప్తా

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి

వివేకానందుడి కలలను సాకారం చేయాలి

ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి

చేర్యాల, జనవరి 13 : స్వామి వివేకానంద టీచర్స్ అసోసియేషన్ 13వ వార్షికోత్సవం సందర్భంగా వివేకానందుడి జయంతి పురస్కరించుకొని పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 104 మంది యువకులు రక్తదానం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి మాట్లాడుతూ 317జీవో ద్వారా స్థానికేతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత రాకా సుధాకర్‌రావు, వీటీఏ అధ్యక్షుడు కలకోటి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మలిపెద్ది బాలభాస్కర్, తపస్ రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు, రఘువర్ధన్‌రెడ్డి, నవాత్ సురేశ్, మురళీధర్, మీస వెంకటేశ్వర్లు, నరిగే బాల భాస్కర్ పాల్గొన్నారు.

జాబ్ పేరుతో రూ.2 లక్షలు స్వాహా

కొమురవెల్లి, జనవరి 13 : సైబర్ నేరాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ చాలామంది అత్యాశకు పోయి మోసపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కొమురవెల్లికి చెందిన యువతి వాట్సాప్ జాబ్ కోసం సైబర్ నేరగాళ్లు లింక్ పంపారు. సదరు యువతిని జాబ్ కోసం రూ.3వేలు పంపాలని, వెంటనే మీరు పంపిన డబ్బులకు రెట్టింపు అవుతాయని ఆశచూపారు. దీంతో యువతి రూ.3వేలు పంపగా, వారు చెప్పినట్లే కొద్ది సేపటికే అకౌంట్‌లో రూ.6 వేలు పడడంతో సదరు యువతి నాలుగు అకౌంట్ల నుంచి రూ.2 లక్షలు పంపింది. రూ.2 లక్షలు పంపిన తర్వాత ఎలాంటి స్పందనలేకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్చాప్ రావడంతో కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే రూ.61వేలు ఫ్రీజ్ చేయడంతోపాటు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎంఆర్‌పీకే ఎరువులు విక్రయించాలి

సిద్దిపేట అర్బన్, జనవరి 13 : ఎంఆర్‌పీకే ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ సూచించారు. శనివారం పట్టణంలోని ఎరువుల విక్రయ కేంద్రాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలోని మార్క్‌ఫెడ్ ఎరువుల నిల్వ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువులను ఈ-పాస్ ద్వారానే అ మ్మాలని, కచ్చితంగా రసీదు ఇవ్వాలన్నారు. ఎరువుల నిల్వలను రోజు వారీగా నమోదు చేయాలని సూచించారు. యాసంగి సాగుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పరుశరామ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు లక్ష్మణ్, రాజేశ్ పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ ఎరువుల నిల్వ కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

సంక్షేమ హాస్టళ్ల డైట్ బిల్లులు చెల్లించాలి

సిద్దిపేట కమాన్, జనవరి 13 : సంక్షేమ హాస్టళ్ల డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమాండ్ల విక్రమ్‌రెడ్డి అన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ టీఎన్జీవో భవన్‌లో ఆవిష్కరించారు. డైట్ చార్జీలు విడుదల చేయకపోవడంతో వార్డెన్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ విషయాన్ని మంత్రి, రాష్ట్ర టీఎన్జీవోస్ సంఘానికి విన్నవించి త్వరగా డైట్ చార్జీలు విడుదలకు టీఎన్జీవో సిద్దిపేట జిల్లా సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, సంక్షేమ అధికారులు, సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు సామల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాజు, ట్రెజరర్ ఎండీ నదీమ్, వైస్ ప్రెసిడెంట్ బండారి గణేశ్, వివిధ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రంరెడ్డి

PUBLIC NOTICE

The bublic in general are here by informed that Sri. Patha Raju S/o. Veeraiah has approached my client i.e., Union Bank of India, Branch: Gajwel for sanction and release of loan and offered his property i.e., house bearing H.No. 6-93/A and 6-93/1 admeasuring 204.16 sq. yards in Sy.No. 135/E, situated at Mutrajpally Village of Gajwel Mandal, Siddipet District, Open place cover under registered sale deed No. 572/2011 of SRO Gajwel and further informed that one of the link document bearing No. 2738/1997 of S.R.O. Gajwel was lost beyond recovery. In this connection the public are informed to submit objections if any within 5 days of this publication to me for mortgaging the above property in favour of my client-bank. If no objections are received within the above stipulated time, it shall be deemed that there are no objections and my client-bank will proceed further. Later no objections will be entertained.

Sd/- **G.Kali Prasad,** Advocate
Gajwel, District Siddipet.
Cell No. 9440493461.